# అక్షర తూణీరము

(కవితా సంకలనం)

•••••••••••••••••••••••

డా|| యస్.వి.యస్.కిషోర్ కుమార్

•••••••••••••••••••••••

# విషయసూచిక


| | | |
|---|---|---|
| | ముందుమాట | 9 |
| | ఆశంస | 12 |
| 1 | రావాలి నవచైతన్యం | 13 |
| 2 | అంతర్లీనం | 15 |
| 3 | స్నేహమంటే | 17 |
| 4 | ఆలోచనలు..... | 19 |
| 5 | నివేదన | 22 |
| 6 | నా చిన్ని ప్రపంచం | 23 |
| 7 | సరిపోదూ? | 25 |
| 8 | దారి తప్పుకు నేస్తం | 27 |
| 9 | ప్రేమా, నువ్వు వెళ్ళాక.... | 29 |
| 10 | అందమైన జీవితం | 31 |
| 11 | ప్రేమంటే.... | 33 |
| 12 | మనసు కావ్యం | 35 |
| 13 | మొదటి వంటలో మస్తు మజా | 37 |
| 14 | జీవనయానం | 39 |

| | | |
|---|---|---|
| 15 | అవును...అతను వంట తగలేశాడు | 41 |
| 16 | 'మా'విడాకులు | 43 |
| 17 | ప్రేమ పవనం | 46 |
| 18 | పరిష్కారం | 48 |
| 19 | యువతా మేలుకో! | 50 |
| 20 | నీకు నాకు మధ్య... | 54 |
| 21 | స్నేహ మాధుర్యం | 56 |
| 22 | దొరకునా...... | 57 |
| 23 | ఎలా చెప్పను ప్రేయసీ | 59 |
| 24 | ఫ్రీ | 61 |
| 25 | హోలీ | 63 |
| 26 | నీకై నేను | 64 |
| 27 | పేయింగ్ గెస్ట్ | 66 |
| 28 | విరామం | 67 |
| 29 | వాళ్ళిద్దరూ మళ్ళీ కలుసుకున్నారు | 71 |
| 30 | అక్షరాలతో స్నేహం | 72 |
| 31 | నా నేస్తమా నీకు కృతజ్ఞతలు | 74 |

| | | |
|---|---|---|
| 32 | మనసు | 77 |
| 33 | నేస్తం! నీసెయ్యం | 78 |
| 34 | మనమిద్దరం సమాంతర రేఖలం | 80 |
| 35 | మేలుకొలుపు | 83 |
| 36 | నమ్మకపు గాయాలు | 87 |
| 37 | నువ్వు నేను కలిసినప్పుడు | 89 |
| 38 | 'పర్సనల్' కంప్యూటర్ | 91 |
| 39 | నీ జ్ఞాపకం | 93 |
| 40 | రైతన్న | 94 |
| 41 | కలల దీపాలు | 96 |
| 42 | మానసహేల | 98 |
| 43 | కవిత | 100 |
| 44 | ఆనందం | 102 |
| 45 | తల్లీ నీకువందనం | 104 |

# రావాలి నవచైతన్యం

రావాలి రావాలి చైతన్యం
సమాజాన్ని మేల్కొలుపు
నవచైతన్యం
సంఘంలోని కుళ్ళును
సమస్తం రూపుమాపుదాం
అరాచకపు శక్తుల్ని
తరిమి తరిమి కొడదాం
దురాచార దురహంకారాలకు
సమాధులు నిర్మిద్దాం
అన్యాయం అక్రమాల
పునాదులు పెకలిద్దాం
పేదప్రజల పీడనలను
పీడకలలుగా మార్చుద్దాం
మేకవన్నె పులులకు
మనుగడ లేకుండా చేద్దాం

# ఆలోచనలు.....

ఆలోచనలు.....

వస్తాయి, పోతాయి,

గాలి దుమారంలా.

దుమారంలో చిక్కుకున్న మనసుకు తెలుసు,

కొట్టుకుని పోయినవి ఎన్నో.

ఆలోచనలు.....

గుండెను మెలితిప్పేస్తాయి,

సుడిగుండంలా.

సుడిలో చిక్కుకున్న ప్రాణానికి తెలుసు,

బతకటం ఎంత కష్టమో.

ఆలోచనలు.....

నిలువ నీయవు ఒక చోట,

నీటి ప్రవాహంలా.

ప్రవాహంలో కొట్టుకుపోతున్న ఆశలకు తెలుసు,

నిరాశ ఎంత నిస్పృహో.

# సరిపోదూ?

వ్యధ ధ్వని వినాలంటే,

మాటలే మాట్లాడాలా,

మౌనం సరిపోదూ?

బాధని చూడాలంటే,

కన్నీరే కారాలా,

కళ్ళలో భావం సరిపోదూ?

వేదన చెప్పుకోవాలంటే,

ఏకాంతమే కావాలా,

వినే హృదయం సరిపోదూ?

దుఖం పంచుకోవాలంటే,

సంబంధమే కావాలా,

బంధం సరిపోదూ?

మనసు ముక్కలవ్వాలంటే,

యుద్ధమే జరగాలా,

చిన్న మాట సరిపోదూ?

కష్టం తగ్గించుకోవాలంటే,

# మొదటి వంటలో మస్తు మజా

మొదటిసారి వంటింట్లో

నా అఫిషియల్ డ్యూటి.

కొత్త పైలట్ కాక్ పిట్లో

అడుగుపెట్టినట్లు.

పప్పులు ఉప్పులు

నూనెలు నేతులు

పిడులు పొడులు

సాదరంగా స్వాగతం

పలికాయి.

తొలి సంబరం

దోశతో మొదలైంది

పిండి ఆత్రుతగా

ఎదురు చూస్తోంది

ఏం చేస్తాడా అన్నట్లు

పాత కాంపోండర్

కొత్త డాక్టర్ని చూసినట్లు

# 'మా'విడాకులు

భువిలో పెళ్ళికి

దివిలో తాంబూలాలు

ఇది నానుడి

మరి నేడో

విచ్చలవిడితనం

రాజ్యమేలుతోంది

పెళ్ళి పవిత్రతకి

కాలం చెల్లింది

ఏడు అడుగులు

మూడు ముళ్ళు

నాతిచరామిలు

అన్నీ హుళక్కయ్యాయి

నేడు జరిగిన పెళ్ళికి

మరునాడు విడాకులు

రిజిష్టర్ మారేజికి

డబ్బులే విలువలయ్యాయి

# ఎలా చెప్పను ప్రేయసీ!

నాలోవున్న నమ్మకానికి

నను నడిపించే ధైర్యానివి

నువ్వని ఎలా చెప్పను

నాలోని ప్రతి శ్వాసకి

నను బ్రతికించే ఆశవి

నువ్వని ఎలా చెప్పను

నీ పేరే

పలకాలనుకునే పెదవులకి

నా చిరునవ్వే

నువ్వని ఎలా చెప్పను

నిను ఆర్తిగా వెతికే చూపులకి

నాకంటిపాపవి

నువ్వని ఎలా చెప్పను

నీఆలోచనల్లో

మునిగిన మనసుకి

నా మనస్సాక్షివి

నువ్వని ఎలా చెప్పను

# విరామం

మనసు అలసట మదికి  తెలుస్తూనే ఉంది

తనువు బడలిక భారమై ఎదను వేడుకుంటోంది

కాస్తంత విరామం ఇవ్వమని...

కాలం పరుగెడుతూనే ఉంది నా పనిలా

కాసేపు...కాసేపంటే కాసేపే

ఈ పనిని పక్కన పెట్టి

ఈ రోజును  నా కోసమై జన్మించనీ

కొన్ని క్షణాలను దోసిట్లో నింపుకుని

నన్ను నేను అభిషేకించుకోనీ....

నిద్ర లేమి లేని కనులతో

సూరీడి గోరు వెచ్చటి దుప్పటిని తొలిగించి

నీలాకాశపు కాన్వాసుపై

ఎర్రటి రంగును చిత్రిస్తున్న

ప్రకృతి చిత్రకారుడితో కబుర్లు చెపుతూ

ఈ ప్రభాతాన్ని ఆస్వాదిస్తుంటే

# నా నేస్తమా... నీకు కృతజ్ఞతలు

నాకు నాకే తెలీకుండా

నా మనసుకు దగ్గరయ్యావు

నాలో నేనే లేనప్పుడు

నువ్వు నన్ను లేపావు

నన్ను నేను కోల్పోతున్నప్పుడు

నువ్వు నన్ను నిలబెట్టావు

నాలో నేను కుంచించుకుపోతున్నప్పుడు

నువ్వు నాలో ప్రవేశించావు.

ఏ ప్రభాత సమయంలో

ఏ సంధ్యా సమయంలో

ఏ గోధూళి వేళలో

నన్ను స్పందించావో

ఆ స్పందన స్పందనగానే

మిగిలిపోయింది నేటి దాకా.

నీతో చెప్పుకుంటేనే చాలు

నా కష్టం అంతా తీరిపోతుందే

# మనమిద్దరం సమాంతర రేఖలం

ఆద్యంతాలను ముడివేస్తూ

మనమిద్దరం

రెండు సమాంతర రేఖల్లా

భూమి ఆకాశం కలిసే

అనంతాలకు పరుగులుతీస్తూ ఉంటాం.....

నక్షత్రాల లెక్కలు తేలవు

సముద్రాల లోతులు అందవు

కీచులాడుకుంటూ..వాదులాడుకుంటూ

అటువైపోసారి...ఇటువైపోసారి

ఎగిరిపోతూంటాం...వదిగిపోతూంటాం

చీకటి గుహలలో వెతుకులాడుతూ

ఒకరినొకరు తడుముకుంటూ

ఏవో గతాల లోతుల్లోకి జారిపోతూ

ఒకరికొకరు ఆసరాగా ఎగబాకుతూంటాం..

నీ సిరా నీదే

నా లిఖితం నాదే

# కలల దీపాలు

ఎక్కడో దూరంగా
రోజు అంతరిస్తున్న వేళ
సాయం సంధ్య
తన మేలిముసుగులో
కొత్తపెళ్ళికూతురులా
సిగ్గుపడుతూ జారుకుంటున్నవేళ
నా ఊహల వనంలో
ఎవరో కలల దీపాల్ని వెలిగించారు.
కారణంతెలీక అప్పుడప్పుడు
నా శ్వాస బరువై
నాకళ్ళు తదేకంగా తననే చూస్తూ
కనురెప్పలు ప్రేమతో
కొట్టుకొంటున్నవేళ
నాకు కనుపించని
ఓ అదృశ్య దేవత
నన్ను తాకిన వెచ్చని అనుభూతి.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Akshara+Tuniramu**

* * *